న్యూస్‌రీల్

దుర్గాదేవి క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలఅర్బన్: స్థానిక సర్వజనసీ దుర్గాదేవి పూజ క్యాలెండర్‌ను మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్వజనసీ దుర్గాదేవి కమిటీ అధ్యక్షుడు ధర్మేంద ర్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూమేష్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

మందమర్రిరూరల్: మందమర్రి పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి ఆలయ కమిటీ నిర్వ హకులు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం ఉదయం నాలుగున్నరకు సుప్రభాత సేవ, ఐదు గంటలకు అభిషేకం, అలంకార దర్శనం, ఐదు న్నరకు ఉత్తర ద్వార పూజ, ఉత్తర ద్వార దర్శనం తీర్థ ప్రసాదాల పంపిణీ ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై దేవుని కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వహకులు గోవర్ధనగిరి అనంతాచార్యులు తెలిపారు.

మావోయిస్టు అగ్రనేత సుదర్శన్ తండ్రి వర్ధంతి



నివాళులర్పిస్తున్న సన్నిహితులు

బెల్లంపల్లి: నిషిద్ధ మావోయిస్టు కేంద్ర కమిటీ అగ్ర నాయకుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ తండ్రి కటకం మల్లయ్య ఆరో వర్ధంతి వేడుకలను ఆదివారం బెల్లంపల్లిలో నిర్వహిం చారు. కొత్తబస్టాండ్ ఏరియాలో నివాసం ఉం టున్న మల్లయ్య చిన్నకుమారుడు కటకం సతీష్‌కుమార్ ఇంట్లో కుటుంబ సభ్యులు, సన్నిహితులు వర్ధంతిని జరిపారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, సామాజిక కార్యకర్త శ్రీమన్నారాయణ, ప్రజా కళామండలి కళాకారుడు ఆడేపు సమ్మయ్య, కొం తం రమేష్, కటకం సతీష్‌కుమార్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'దాడులు అరికట్టాలి'

దండేపల్లి: హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఇందుకు హిందూ ప్రజలు, యువకులు ప్రత్యేక చొరవ చూపాలని మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని మేదరిపేటలో స్థానికులు, యువకులతో ఆదివారం సమావేశం అయ్యారు. అయ్యప్పస్వామిని, హిందూ దేవత లను దూషించిన నరేష్, రాజేష్‌లపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో బీజేపీ నాయకులు కొండా నరేష్, ముత్యాల శ్రీనివాస్, రాజేష్, సత్తయ్య, హరీష్, వెంకటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



నెన్నెలలో ముగ్గులు వేస్తున్న యువతులు



కాసిపేట: సోమగూడెంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు



వేమనపల్లి: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



మంచిర్యాలటౌన్: ముగ్గులు వేస్తున్న యువతులు

అంబరాన్నంటిన సంబురాలు

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- 2022కు వీడ్కోలు పలుకుతూ.. 2023కు స్వాగతం
- కేక్ కట్ చేసి, విందు వినోదాల్లో ప్రజలు
- డీజే సప్పుళ్లతో మార్మోగిన పట్టణాలు
- ఆకట్టుకున్న ముగ్గులు



ఎమ్మెల్యే చిన్నయ్యకు శుభాకాంక్షలు

బెల్లంపల్లి లోని ఏఎంసీ ఏరియాలో ఉన్న క్యాంపు కార్యాలయానికి వెళ్లి బీఆర్‌ఎస్ శ్రేణు లు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దుర్గం చిన్న య్యకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్ష లు తెలిపారు.



చెన్నూర్: కేక్ కట్ చేస్తున్న ఎంఈవో



మంచిర్యాలఅర్బన్: సాయిబాబా ఆలయంలో భక్తుల పూజలు



మందమర్రిరూరల్: ముగ్గు వేస్తున్న మహిళ

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆంగ్ల నూతన సం వత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ కొత్త సంవత్స రానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి నుంచే ప్రజలు విందులు, వినోదాల్లో మునిగితేలారు. డీజే సౌండ్ల మధ్య నృత్యాలు చేస్తూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు పెట్టారు. మహిళలు తెల్లవారుజామున నుంచి ఇంటి ముందర ముగ్గులు వేసి స్వాగతం పలికారు. ఉదయం నుంచి ప్రధాన ఆలయాలన్నీ భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

- జిల్లా కేంద్రంలోని రెడ్డికాలనీలో ఓ ఇంటి ఎదుట వేసిన రంగోళి ఆలోచింపజేసింది. కరోనా కొత్త బీఎఫ్7 చైనా నుంచి వస్తుందంటూ జాగ్రత్తలను వివరించింది. మాస్కులు ధరించాలని రీణారాణి దాస్ వేసిన ముగ్గు అందరినీ ఆకర్షిస్తోంది.
- చెన్నూర్‌లో బొడ్డు స్రవంతి అనే మహిళ తల్లి గర్భం దాల్చిన బొమ్మను ముగ్గుల రూపంలో వేసి మాతృమూర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అని తన తల్లిపై ఉన్న మమ కారాన్ని తెలియజేసింది.

దివాకర్‌రావుకు శుభాకాంక్షలు



మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, వార్డు కౌన్సిలర్లు,హాజీపూర్ ఎం పీపీ మందపల్లి స్వర్ణలత, వైస్ ఎంపీపీ, బీఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



జన్నారం: వివేకానంద పాఠశాలలో...



చెన్నూర్ పట్టణంలో ముగ్గులు వేస్తున్న మహిళలు



భీమారం: సంబురాల్లో యువతీ, యువకులు



దండేపల్లి: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్



మంచిర్యాలఅర్బన్: రెడ్డికాలనీలో కరోనా జాగ్రత్తలపై ముగ్గు



బెల్లంపల్లిరూరల్‌:నూతన సంవత్సర వేడుకల్లో చిన్నారులు



ఏసీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఏసీపీ తిరుపతిరెడ్డి



భీమిని: కన్నెపల్లిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



మంచిర్యాల క్రైం: కేక్ కట్ చేస్తున్న సీఐ నారాయణ్‌నాయక్

ఉచితంగా యోగా టీషర్ట్స్ పంపిణీ



యోగా టీషర్టులను ఆవిష్కరిస్తున్న వాకర్స్ సభ్యులు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్టపై ఆదివారం రాముని చెరువు వాకర్స్ ఆధ్వర్యంలో ఓం అష్టోత్తర యోగాకు సంబంధించిన టీషర్టులను ఆవిష్కరించారు. రాముని చెరువు చి ల్డ్రన్స్ పార్కులో యోగాను అభ్యసిస్తున్న సభ్యులకు ఆయా టీషర్టులను ఉచితంగా అందించారు. ప్రతిరోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ఉచితంగా యోగా తరగతులను రాముని చెరువు చిల్డ్రన్స్ పార్కులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో యోగా గురువు గుండా విజయ్‌కుమార్, వాకర్స్ సభ్యులు మహేందర్ రావు, డీటీ కృష్ణ, తిరు పతి, మోహన్, సుధీర్, కె.లచ్చన్న, జ్యోతి, పెట్టం లక్ష్మణ్, జనార్దన్ గౌడ్, వెంకటయ్య పాల్గొన్నారు.

రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభం

నస్పూర్: పట్టణ పరిధిలోని సీసీసీలోని పుప్పిడి బాపురెడ్డి భవనంలో రెడ్డి పరివార్ సంక్షేమ సం ఘం నాయకులు సంఘం కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. సంఘం బలోపేతం, రెడ్డి కులస్తుల సంక్షేమానికి తీసు కోవాల్సిన భవిష్యత్ కార్యాచరణ విషయం చర్చించడానికి ఈ నెల 5న సమావేశం నిర్వహి స్తున్నట్లు, ఈ నెల 8న సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు తిరుపతి రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, మల్లా రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భజన కమిటీ ఎన్నిక

నెన్నెల: మండలంలోని కుశ్నపల్లిలో ఆంజనేయ భజన మండలి కళాకారులు నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా భజన మండలి అధ్యక్షుడు దురిశెట్టి వెంకటే ష్‌చారి తెలిపారు. ఆంజనేయ భజన కమిటీ మండల అధ్యక్షుడిగా దుర్గం బొందయ్య, ఉపా ధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డి, కార్యదర్శిగా యశ్వం త్, గౌరవ అధ్యక్షులుగా శంకరయ్య, సల హాదారులు దుర్గం రాజయ్య, సంయుక్త కార్యద ర్శిగా తాళ్ల రాజారాంను ఎన్నుకున్నారన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఏమాజి

కాసిపేట: మండలంలోని దేవాపూర్‌కు చెందిన మం తెన మురళి కుటుంబసభ్యులను ప్రభుత్వం ఆదు కోవాలని బీజేపీ బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కొయ్యల ఏమాజీ డిమాండ్ చేశారు. ఇటీవల హత్యకు గురైన మురళి కుటుంబసభ్యులను ఆదివారం కలిసి పరామర్శించి ఆర్థిక సాయం అంద జేశారు. మృతుడి కుటుంబసభ్యులకు ఒక్కరికి ఓరియంట్ సిమెంట్ కంపెనీలో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అట్కపురం రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి, జిల్లాకార్యదర్శి గోవర్ధన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేశవరెడ్డి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులాల్, నాయకులు దూది ప్రకాష్, నవీన్, నర్సింగ్, శ్రావణ్, పోశం తదితరులున్నారు.

ఆనంద నిలయంలో అల్పాహారం అందజేత

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీనగర్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిల యంలోని అనాథాశ్రమం పిల్లలకు ఆదివారం అల్పా హారం అందించి, కేక్ కట్ చేయడంతో పాటు, పం డ్లు, స్వీట్లను స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి వి.మధుసూదన్ రెడ్డి అందించారు. ఆనంద నిల యంలో పుట్టిన రోజు, వివాహ దినోత్సవ వేడుకల తో పాటు, నూతన సంవత్సరం వంటి కార్యక్రమా లను వృద్ధులు, పిల్లల మధ్య నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

అటెన్షన్ ప్లీజ్.. పడిపోకముందే పట్టించుకోండి



నెన్నెల: నెన్నెల-బెల్లంపల్లి రహదారిలో దుగినేపల్లి వద్ద రెండు విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా వంగి కుంగిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎప్పుడు కూలుతాయోనని తెలియక వాహనదారులు భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారు. కూలిపోయి ప్రమాదం జరగకముందే అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంగిపోయిన స్తం భాలను తొలగించి, కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

సంబంధిత అధికారి: రాంమోహన్, విద్యుత్ ఏఈ ఫోన్ నంబర్ : 94408 11723

సీఎం, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



చెన్నూర్‌రూరల్: క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు



జైపూర్: షెట్‌పల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



భీమారం: క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్

జైపూర్/చెన్నూరురూరల్/భీమారం: మహిళా సంఘాల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ ప్రభు త్వం నూతనంగా ఆయా గ్రామాల్లో సమ్మక్క-సా రక్క మహిళా సంఘ భవనాలను నిర్మిస్తున్న సం దర్భంగా పలు చోట్ల సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మహిళా సంఘాల భవనాలకు ఒక్కో భవనానికి రూ.18లక్షల చొప్పున ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడంపై మహిళా సం ఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. జైపూర్‌లో జెడ్పీటీసీ మేడి సునీత, ఐకేపీ ఏపీఎం రాజ్‌కుమా ర్, భీమారంలో జెడ్పీటీసీ బుక్యా తిరుమల, సర్పంచ్ రమాదేవి, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బుక్యా రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ

లక్సెట్టిపేట: మండలం లోని న్యూ ప్రేయర్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆదివారం స్థానిక చర్చి లో 35మంది నిరుపేద లకు చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవ త్సరం పేదలను గుర్తిం చి చీరలను, దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల	
శ్రీనివాస	:ధమాక
వెంకటేశ్వర	: ఖుషి
జెమిని సినిమా స్క్రీన్ 1	: లక్కీ లక్ష్మణ్/ టాప్‌గేర్/ఖుషి
జెమిని సినిమా స్క్రీన్ 2	: ధమాక/ అవతార్-2
లక్సెట్టిపేట	
మహానంద	: ధమాక
జన్నారం	
రాఘవేంద్ర	: ధమాక
చెన్నూర్	
శ్రీశ్రీనివాస	:ధమాక
బెల్లంపల్లి	
రామకృష్ణ	: ధమాక
బాలాజీ	:ఖుషి
సీసీసీ	
దేవి	: 18 పేజెస్
తిరుమల	: ధమాక

- మంచిర్యాలటౌన్